# బీఆర్ఎస్ పాలనలోనే పల్లెలు సస్యశ్యామలం

- ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య
- నకిరేకల్, చిట్యాల, రామన్నపేట మండలాల్లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన



చిట్యాల : వైకుంఠధామాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

నకిరేకల్/ చిట్యాల/ రామన్నపేట, అక్టోబర్ 5 : బీఆర్ఎస్ పాలనలోనే పట్టణాలు, పల్లెలు సస్యశ్యామలంగా మారాయని సంతోషం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ధీమా వ్యక్తం చేశారు. నకిరేకల్ పట్టణంలో టీయూఎఫ్ఐడీసీ నిధుల ద్వారా మంజూరైన కాలంవారి కుంటపై రూ. 4.64 కోట్లతో నిర్మించనున్న ప్రహరీ నిర్మాణానికి, ఎస్డీఎఫ్ నిధులు రూ.20 లక్షలతో నిర్మించనున్న పంచాయతీరాజ్ ఉప కార్యాలయ నిర్వహణ భవన నిర్మాణానికి ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య గురువారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ప్రజలు ఆగమాగం కావొద్దని సూచించారు. కాంగ్రెస్, బీజేపీలు ఇచ్చే ఉచిత హామీల గ్యారెంటీలను నమ్మొద్దన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు నవీన్‌రావు, పట్టణాధ్యక్షులు సైదిరెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సోమయాదగిరి, ముత్యాలమ్మగూడి చైర్మన్ వెంకటేశ్వర్లు, నాయకులు పెండెం సదానందం, మురారిశెట్టి కృష్ణమూర్తి, మాద నగేశ్‌గౌడ్, ధైద పరమేశం, గుర్రం గణేశ్, కౌన్సిలర్లు, వార్డు ఇన్‌చార్జిలు పాల్గొన్నారు.

## చిట్యాలలో ..

చిట్యాల: మండలంలోని వనిపాకల గ్రామంలో రూ.లక్షలతో సీసీ రోడ్డు, రూ.10 లక్షలతో బీసీ కమ్యూనిటీ హాల్, మున్సిపాలిటీ పరిధిలోని వెంకటాపురంలో రూ.20 లక్షలతో హెల్త్ సబ్ సెంటర్, రూ.10ల క్షలతో సీసీ రోడ్డు, శివనేనిగూడెంలో రూ.20 లక్షలతో ఫోటో, వీడియో గ్రాఫర్ల భవనం, పట్టణంలోని రూ.20 లక్షలతో పద్మశాలీభవన నిర్మాణ పనులకు ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య శంకుస్థాపన చేశారు. పట్టణంలో రూ.1.40 కోట్లతో నిర్మించి వైకుంఠధామాన్ని, శివనేనిగూడెంలో రూ.30లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డు, డ్రైనేజీలను ప్రారంభించారు. అనంతరం మహిళలకు బతుకమ్మ చీరలు, క్రీడాకారులకు స్పోర్ట్స్ కిట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన వెంకటరెడ్డి, ఎంపీపీ కొలను సునీతావెంకటేశం, మార్కెట్ కమిటీ చైర్మన్ జడల ఆదిమల్లయ్య, మున్సిపల్ వైస్ చైర్మన్ కూరెళ్ల లింగస్వామి, పీఏసీఎస్ మెండె సైదులు, బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు పొన్నం లక్ష్మయ్య, ప్రధాన కార్యదర్శి జిట్ట చంద్రకాంత్, సర్పంచులు, ఎంపీటీసీలు, కౌన్సిలర్లు, అధికారులు పాల్గొన్నారు.

## రామన్నపేటలో..

రామన్నపేట : మండలంలోని కొమ్మాయిగూడెం, నీర్నెంముల గ్రామపంచాయతీ భవనాలను అంగన్‌వాడీ కేంద్రాన్ని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ప్రారంభించారు. నిదానపల్లి– లక్ష్మాపురం, ఉత్తటూరు– వని పాకల రోడ్డు మరమ్మతు పనులు, ఇస్కిళ్ల – ఉత్తటూరు బీటీ రోడ్ల నిర్మాణ పనులను, లక్ష్మాపురం పీహెచ్‌సీ సబ్‌సెంటర్, ఇంద్రపాలనగరంలో సీసీరోడ్ల పనులను ఆయన ప్రారంభించారు. అనంతరం బతుకమ్మ చీరెలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ కన్నెబోయిన జ్యోతిబలరాం, జడ్పీటీసీ పున్న లక్ష్మీజగన్ మోహన్, పీఏసీఎస్ చైర్మన్ నంద్యాల భిక్షంరెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షకార్యదర్శులు మండడి ఉదయ్‌రెడ్డి, పోశబోయిన మల్లేశం, రైతు బంధు సమితి మండలాధ్యక్షుడు బొక్క మాధవరెడ్డి, సర్పంచులు జెల్లెల లక్ష్మమ్మాపెంటయ్య, అంతటి పద్మారమేశ్, ముత్యాల సుజాతారవి, కాటేపల్లి సిద్దమ్మ యాదయ్య, గుత్తా నర్సిరెడ్డి, ఉప్పు ప్రకాశ్, కోళ్ల స్వామి, బందెల యాదయ్య, ఎంపీటీసీలు గోగుపద్మ సత్తయ్య, వేమవరపు సుధీర్ బాబు, మాజీ వైస్‌ఎంపీపీ బద్దుల రమేశ్, బత్తుల శంకరయ్య, గురుజాల రాంరెడ్డి, కన్నెబోయిన అయిలయ్య, గర్దాసు విక్రం, బత్తుల వెంకటేశ్, బుర్రి శ్రీశైలంపాల్గొన్నారు.



నాంపల్లి : బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి

# సబ్బండ వర్గాల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి
- నాంపల్లి, చండూరు మండలాల్లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

నాంపల్లి, అక్టోబర్ 5 : సబ్బండ వర్గాల సంక్షేమమే ధ్యేయంగా సీఎం కేసీఆర్ పాలన సాగిస్తున్నారని, కాంగ్రెస్, బీజేపీ నాయకుల మాయమాటలను నమ్మి ప్రజలు మరోసారి మోస పోవద్దని మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని గట్లమల్లేపల్లి నుంచి తుమ్మలపల్లి వరకు రూ.2.34 కోట్లు, కేతేపల్లి నుంచి తిరుమలగిరి వరకు రూ.1.62 కోట్లు, మల్లేపల్లి రోడ్డు నుంచి బండ తిమ్మాపురం వరకు రూ.1.35 కోట్లు, చల్లవానికుంట నుంచి కలమంద బావి తండా వరకు రూ.1.40 కోట్లతో చేపట్టిన రోడ్డు నిర్మాణ పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. అనంతరం సుంకిశాలలో రూ.20 లక్షలతో పంచాయతీ భవన నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేనివిధంగా సబ్బండ వర్గాల సంక్షేమం కోసం కృషి చేస్తున్నది తెలంగాణ రాష్ట్రం ఒక్కటే అన్నారు. రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్, ఆడబిడ్డల పెండ్లికి ఆర్థిక సాయం, మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికీ స్వచ్ఛమైన తాగునీరు, రైతుల కోసం రైతుబంధు, రైతు బీమా అందిస్తున్న రాష్ట్రం తెలంగాణ ఒక్కటే అన్నారు. ఇలాంటి పథకాలు కాంగ్రెస్, బీజేపీ పాలిత రాష్ట్రాల్లో లేవన్నారు. కానీ మన రాష్ట్రంలో అధికారం కోసం ప్రజలకు మాయ మాటలు చెబుతున్నారని, వారి మాటలు నమ్మే పరిస్థితిలో ప్రజలు లేరన్నారు. పోరాడి సాధించుకున్న తెలంగాణలో సంక్షేమ పథకాలను అమలు చేస్తూ సబ్బండ వర్గాలకు అండగా ఉంటున్న సీఎం కేసీఆర్‌కు ప్రజలు అండగా ఉండాలని కోరారు. మూడోసారి సీఎంగా కేసీఆర్‌ను గెలిపించాలని కోరారు.

## బతుకమ్మ చీరెల పంపిణీ

మండలంలోని గట్లమల్లేపల్లి, కేతేపల్లి, బండ తిమ్మాపురం, సుంకిశాల, చల్లవానికుంట గ్రామాల్లో మహిళలకు బతుకమ్మ చీరెలను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ ఏడుదొడ్ల శ్వేత, ఎంపీడీఓ శేషుకుమార్, రైతు బంధు సమితి మండల కన్వీనర్ ఏడుదొడ్ల రవీందర్‌రెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గుమ్మడపు నరసింహారావు, మండల అధికార ప్రతినిధి పోగుల వెంకట్‌రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి కోరె యాదయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు కడారి శ్రీశైలంయాదవ్, నడింపల్లి యాదయ్య, ఎస్టీ సెల్ మండలాధ్యక్షుడు సబావత్ సర్దార్‌నాయక్ , బీఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు బత్తుల విజయ్, సప్పిడి శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచులు బల్గూరి విష్ణువర్ధన్, నాగులవంచ శ్రీలత, కోరె హేమలత, అందుగుల కవిత, రేవెల్లి సుధాకర్, బాషపాక రాములు, రాపోతు దేవేంద్ర, కలకొండ చెన్నయ్య, రమావత్ రవినాయక్, గౌరీ కిరణ్, మల్లికార్జున్, వట్టికోటి నరేశ్, సంగెపు గణేశ్, కర్నె యాదయ్య, ఎద్దుళ్ల యాదగిరి పాల్గొన్నారు.

## చండూరులో..

చండూరు :మండల కేంద్రంలోని మునుగోడు రోడ్డులో ఉన్న వాగుపై రూ.4.75 కోట్లతో నిర్మించనున్న బ్రిడ్జి పనులకు గురువారం ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ బ్రిడ్జి నిర్మాణం పూర్తయితే చండూరు, మునుగోడుకు రాకపోకలు సులభతరమవుతాయన్నారు. అనంతరం చండూరు పట్టణంలో పలు వార్డుల్లో పర్యటించి ప్రజలతో మాట్లాడారు. వారి సమస్యలు తెలుసుకొని పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ తోకల చంద్రకళావెంకన్న, వైస్ చైర్పర్సన్ దోటి సుజాత వెంకన్న, కౌన్సిలర్లు కోడి వెంకన్న, అన్నెపర్తి శేఖర్, కొండ్రెడ్డి యాదయ్య, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు బొమ్మరబోయిన వెంకన్న, భూతరాజు దశరథ, నాయకులు ఎత్తేపు మధుసూదన్ రావు, మొగుదాల వెంకన్న, రాంగోపాల్, పున్న సైదులు పాల్గొన్నారు.

# టెక్స్‌టైల్స్ పార్కును సందర్శించిన విద్యార్థులు

చౌటుప్పల్ రూరల్, అక్టోబర్ 5 : మండలంలోని మల్కాపురం గ్రామ పరిధిలోని టెక్స్‌టైల్స్ పార్కులోని చేతివృత్తి వస్త్ర పరిశ్రమను గురువారం హైదరాబాద్‌కు చెందిన కమ్యూనిటీ సైన్స్ కళాశాలలో టెక్నిక్స్ ఆఫ్ ఫ్యాబ్రిక్స్ కన్‌స్ట్రక్షన్ విద్యనభ్యసిస్తున్న విద్యార్థులు సందర్శించారు. నిర్వాహకులు ప్రాచీన హస్త కళ ద్వారా వస్త్రాలకు రంగులు అద్దే విధానాన్ని విద్యార్థులకు వివరించారు. అంతకు ముందు కొయ్యలగూడెం గ్రామంలో ప్రకృతి రంగులతో చేనేత వస్త్రాలు తయారీవిధానాన్ని వారు పరిశీలించారు. కార్యక్రమంలో కోర్సు ఇన్‌చార్జి ఖతిజా సుల్తానా, మిమి క్రాఫ్ట్ నిర్వాహకులు కె. కృష్ణమూర్తి పుష్పలత పాల్గొన్నారు.

# ఆయిల్ పామ్ సాగుతో లాభాలు

- జిల్లా ఉద్యాన వన అధికారి శ్రీధర్

ఆత్మకూర్.ఎస్, అక్టోబర్ 5 : ఆయిల్‌పామ్ సాగుతో రైతులు లాభాలు పొందవచ్చని జిల్లా ఉద్యాన వన, పట్టు శాఖ అధికారి శ్రీధర్ అన్నారు. గురువారం ఏపూరు రైతు వేదికలో రైతులకు ఆయిల్‌పామ్ సాగుపై అవగాహన కల్పించి మాట్లాడారు. మండలంలో పుష్కలంగా నీటి వనరులు, మంచి సారవంతమైన ఎర్ర నేలలు, ఇసుక నేలలు ఉన్నాయి. ఆయిల్‌పామ్ పంట ఒకసారి వేసుకుంటే 25 నుంచి 30 సంవత్సరాల పాటు ప్రతి నెల దిగుబడిని తీసుకోవచ్చు. నమ్మకమైన బై బ్యాక్ ఉన్నటువంటి పంట అని తెలిపారు. ఈ పంటకు కోతల సమస్య, ప్రకృతి వైపరీత్యాల వల్ల నష్టం జరుగదన్నారు. వ్యవసాయ అనుబంధ రంగాలైన గొర్రెలు, మేకల పెంపకం, పాడి పరిశ్రమ, నాటుకోళ్ల పెంపకం చేపట్టవచ్చని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏఓ దివ్య, ఏఈఓ శివ మూర్తి, రైతు బంధు సమితి సభ్యులు దామిడి శ్రీనివాస్, కనాల మల్లారెడ్డి, కారింగుల లింగయ్య, రాజు, వీరారెడ్డి పాల్గొన్నారు.

# ఇగ్నో కోర్సులు సద్వినియోగం చేసుకోవాలి

- యూనివర్సిటీ అసిస్టెంట్ రీజనల్ డైరెక్టర్ రాజు బోళ్ల
- ఈనెల 10 వరకు అడ్మిషన్లకు గడువు




సమావేశంలో మాట్లాడుతున్న రీజినల్ డైరెక్టర్ రాజుబోళ్ల

రామగిరి, అక్టోబర్ 5 : ఉన్నత విద్య అవకాశాలకై ఇగ్నో యూనివర్సిటీ కోర్సులను సద్వినియోగం చేసుకోవాలని యూనివర్సిటీ తెలంగాణ అసిస్టెంట్ రీజనల్ డైరెక్టర్ డాక్టర్ రాజు బోళ్ల సూచించారు.2023–24 విద్యా సంవత్సరం అడ్మిషన్లకు ఈనెల 10 చివరి గడువు ఉందని ఆ గురువారం నల్లగొండ జిల్లా కేంద్రంలోని ఆ యూనివర్సిటీ స్టడీ సెంటర్ నిర్వహించే కాకతీయ డిగ్రీ అండ్ పీజీ కళాశాలను సందర్శించారు. విద్యార్థులు, అధ్యాపకులకు వర్సిటీ అందించే కోర్సులను వివరించి అవగాహన కల్పించారు. నూతన విద్యా విధానం అనుగుణం గా సాంకేతిక అంశాలతో కోర్సులు నిర్వహణ సాగుతుందన్నారు. వర్సిటీలో డిగ్రీ, పీజీ, డిప్లొమో, సర్టిఫికెట్ కోర్సులు అందుబాటులో ఉన్నాని పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు డిగ్రీ ప్రోగ్రాంలో ఉచిత ప్రవేశాలు అందిస్తున్నట్లు తెలిపారు. పూర్తి వివరాలకుwww.ignou.ac.inలోగాని 9492451812లోగాని 040–23117550లో సంప్రది ంచాలన్నారు. సమావేశంలో కాకతీయ డిగ్రీ అండ్ పీజీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ నర్సింహారెడ్డి పరినే, స్టడీ సెంటర్ కోఆర్డినేటర్ పి.శ్రీనివాస్, ఏ. అమృతారెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

# జీఎంఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్టడీ మెటీరియల్స్ పంపిణీ



విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందిస్తున్న ఫౌండేషన్ సభ్యులు

చిట్యాల, అక్టోబర్ 5 : మండలంలోని వెలిమినేడు జడ్పీ ఉన్నత పాఠశాలలో జీఎంఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ ఆధ్వర్యంలో 8 వ తరగతి విద్యార్థులకు ఎన్ ఎం ఎం ఎస్ నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్ షిప్ దరఖాస్తు చేసుకొని, శిక్షణ పొందుతున్న విద్యార్థులకు స్టడీ మెటీరియల్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో టోల్ మేనేజర్ సంతోష్ , సాంబశివ రావు, రామకృష్ణ, భాను ప్రసాద్,ఫౌండేషన్ ప్రోగ్రాం ఎగ్జిక్యూటివ్ నరేశ్, సందీప్, హెచ్‌ఎం నర్సిరెడ్డి, ఉపాధ్యాయులు శివ కుమార్, శ్రీనివాస్, శ్యామ్ సుందర్ ,యాదగిరి రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల సిబ్బంది జీఎంఆర్ సంస్థకు కృతజ్ఞతలు తెలిపారు.

## చందుపట్లలో బోనాలు



నకిరేకల్ మండలం చందుపట్లలో బోనాల పండుగ గురువారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు ఊరేగింపుగా వెళ్లి గ్రామదేవతకు బోనాలు సమర్పించారు.